క్లుప్తంగా

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పరిశీలన

భువనగిరి : పట్టణంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో జరుగుతున్న పెయింటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, బీబీనగర్ ఎంపీపీ సుధాకర్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

భువనగిరి : పట్టణ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగోర్ల మోదిరాందేవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశంలో బట్టు రాంచంద్రయ్య, వెంకటేష్, నరసింహరెడ్డి, మల్లేష్, శ్రీకాంత్, హరీష్ గౌడ్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : పట్టణంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గడపగడపకు డీఎస్పీకి సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు నల్ల నరేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ర వర్ణ పార్టీలలో ఉన్న బీసీ, ఎస్సీ,ఎస్టీలు ధర్మ సమాజ్ పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ బాధ్యులు వినోద్ యాదవ్, గాలయ్య, నర్సింగ్ లింగస్వామి, అశోక్ యాదవ్ శాంతికుమార్, సురేష్, సంజీవ పాల్గొన్నారు.

ప్రజాగర్జన వాల్‌పోస్టర్..

వలిగొండ : ఈ నెల 11న కొత్తగూడెంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాగర్జన సభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బహిరంగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బలికే మొగులయ్య లక్ష్మీనారాయణ, సుద్దాల సాయికుమార్, శంకర్, ఆంజనేయులు, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

9న రాహుల్ గాంధీ యూత్ కప్

భువనగిరిటౌన్ : ఈ నెల 9న భువనగిరి పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో రాహుల్ గాంధీ యూత్ కప్ నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ కన్వీనర్ చల్లగురుగుల రఘుబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ పాల్గొనాలని ఆసక్తి గలవారు 8106384419, 9848744204 నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

జలగం జనార్దన్‌కు నివాళి

మోటకొండూర్: మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో సీపీఐఎంఎల్ రాష్ట్ర నాయకుడు జలగం జనార్దన్ వర్ధంతిని బుధవా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందారి డేవిడ్ కు మార్, జనార్దన్, శ్రీకాంత్, బేజాడి కుమార్, సీత, రాజయ్య, రాఘవరెడ్డి, పాండరి, స్వామి, కొమురయ్య, బాబు, రామచంద్రు, మైసయ్య, క్రిష్ణ, ఉపేందర్, నర్సయ్య పాల్గొన్నారు.

శ్రమకు తగిన వేతనం ఇవ్వాలి

బొమ్మలరామారం : పంచాయతీ కార్మికులకు శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన పంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు సమ్మెకాలంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, లక్ష్మీకాంతం, రాములు,శ్రీను,ఎల్లమ్మ, అమీర్‌అలీ, నర్సింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

చౌటుప్పల్ : రోడ్డు ప్రమాదంలో గాయపడిన మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన బంగారి అంజిని బుధవారం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పర్నె శివారెడ్డి పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో చెరుకు లింగస్వామి, బత్తిని గణేష్, శేఖర్ పాల్గొన్నారు. పట్టణ కేంద్రానికి చెందిన పెడకంటి మధు కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్‌లు గోపగోని లక్ష్మన్, సుల్తాన్ రాజు, బొడిగె బాలకృష్ణ, తాడూరి పరమేష్, అచ్చిని గణేష్, ఖాసీం, ప్రవీణ్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పాలోజు పెద్ద బ్రహ్మచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రూ. 5 వేలు, సర్పంచ్ కొమ్మిరెల్లి సరితా సంజీవరెడ్డి 100 కిలోల బియ్యాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దంతూరి నరేష్ కుమార్, అప్పిడి వెంకట్ రెడ్డి, రావుల మల్లారెడ్డి, రాపోలు విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన మొదెళ్ల నర్సింహ కూతురు మౌనిక పెళ్లి కానుకగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బుధవారం రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మర్రి అనిల్ కుమార్, దబ్బెటి శైలజ, కట్టు ఇంద్రజ్యోతి పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు

- బస్‌స్టాప్‌లకు దూరంగా ఉండడంతో వినియోగించని ప్రజలు
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్న వైనం



కొండమడుగు మెట్టు వద్ద నిరుపయోగంగా ఉన్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జి

బీబీనగర్: జాతీయ రహదారి విస్తరణ జరిగిన అనంతరం ప్రజలు రహదారులను దాటేందుకు ఏర్పాటు చేసిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు అలంకారప్రాయంగా మారుతున్నాయి. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మండలంలోని కొండమడుగు మెట్టు ,గూడూరు గ్రామాల వద్ద పుట్‌ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేశారు. ఈ రెండు బ్రిడ్జీలు బస్‌స్టాప్‌లకు దూరంగా ఉండడంతో ప్రయాణికులు వాటిని వినియోగించుకోవడం లేదు. దీంతో ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు నిరుపయోగంగా మారుతున్నాయి.

బ్యానర్లు..మందుబాబులకు..

ప్రయాణికులకు అనువైన చోట ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు వాటిని వినియోగించడంతో లేదు. దీంతో బ్రిడ్జీలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారుతున్నాయి. బస్‌స్టాప్‌కు, చౌరస్తాలకు దూరంగా ఉండడంతో రాత్రి వేళల్లో మందు బాబులు వాటి పైన కూర్చొని మద్యం తాగుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పార్టీల బ్యానర్లు కట్టుకోవడానికి, మద్యం బాబులకు, భిక్షాటకులకు ఉపయోగపడుతున్నాయని పలు వురు వాపోతున్నారు.

నిత్యం చోటు చేసుకుంటున్న ప్రమాదాలు..

ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు దూరంగా ఉండడంతో ప్రయాణికులు వాటిని వినియోగించుకోకుండా నేరుగా ప్రధాన చౌరస్తాల వద్ద రోడ్డును దాటుతూ అనేక మంది ప్రమాదాల బారిన పడుతున్నారు. కొండమడుగు మెట్టు, బీబీనగర్, గూడూరులో రోడ్డును దాటుతూ ఎంతో మంది గాయాలపాలయ్యారు.

ఎస్కలేటర్ ఏర్పాటు ఎప్పుడో..?

ఫుట్ ఓవర్ బ్రిడ్జీల మెట్లు ఎక్కడానికి వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు పడుతుండడంతో సమస్యను గుర్తించిన స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రధాన చౌరస్తాల వద్ద ఎస్కలేటర్లను ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అధికారులకు విన్నవించారు. దీంతో కొండమడుగు, బీబీనగర్, వద్ద ఎస్కలేటర్లను ఏర్పాటు చేయడం కోసం స్థలాలను పరిశీలించిన ప్పటికి నేటికీ ఆదిశగా చర్యలు లేవు.



బీబీనగర్‌లో పుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో రోడ్డు దాటుతున్న ప్రయాణికులు

ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

బీబీనగర్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడం ప్రయాణికులు నేరుగా జాతీయ రహదారిని దాటుతున్నారు. దీంతో ప్రమాదాలకు గురై ప్రాణాలు కొల్పోతున్నారు. సర్వీస్ రోడ్లకు, ప్రధాన రహదారులకు మధ్యన ఎలాంటి బారి గేడ్లను ఎర్పాటు చేయలేదు. దీంతో ఎక్కడి నుంచి పడితే అక్కడి నుంచి ప్రజలు రోడ్డును దాటుతున్నారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నందున హైవే అధికారులు స్పందించి ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.



– అస్గర్‌అలీ, బీబీనగర్

రైతును రాజు చేయడమే కేసీఆర్ లక్ష్యం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

తుర్కపల్లి: రైతును రాజు చేయాలనేదే సీఎం కేసీఆర్ లక్ష్యమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామంలో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నీటి పారుదల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సాగు,తాగు నీటిపైన ప్రభుత్వం చేపట్టిన పథకాలు ,కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో వివిధ ప్రాజెక్ట్‌లకు నీరు అందుతున్న విధానం, ఆలేరు నియోజకవర్గానికి నీళ్లు అందించి కెనాల్,15, 16 కాలువల విషయాలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌కు కాలేశ్వరం జలాలు లిఫ్ట్‌ఇరిగేషన్ ద్వారా తీసుకువచ్చి కొండపోచమ్మ సాగర్ నుంచి తుర్కపల్లి15 కెనాల్ ద్వారా నియోజకవర్గంలో 10 వేల 950 ఎకారాలకు సాగు నీరు అందిస్తున్నారన్నారు. మిషన్ కాకతీయ పథకాన్ని తీసుకువచ్చి భూగర్భ జలాలు పెంచిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. గతంలో తాగునీటి కోసం బిందెలు పట్టుకుని మహిళలు బారులు తీరేవారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, సర్పంచ్ యాట పోషమణిపెంటయ్య, జెడ్పీ వైస్ చైర్మెన్ బీకూ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘునాథ్‌ప్రసాద్,



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ సునీతామహేందర్‌రెడ్డి

ఎంపీడీఓ ఉమాదేవి, జిల్లా కోఆప్షన్ ఖలీల్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, సత్యనారాయణ, మహేందర్, మల్లప్ప, శారదశంకర్‌నాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహులు, ఉపసర్పంచ్ సీతరాజు, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు లేక వెలవెలబోయిన సభ..

నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన నీటి పారుదల దినోత్సవ సభకు రైతులు రాక వెలవెలబోయింది. రైతులతో చేయాల్సిన నీటిపారుదల దినోత్సవాన్ని అధికారులు తూతూ మంత్రంగానే నిర్వహించారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పైన ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి రైతులకు, ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా సమావేశం ఎలా సక్సెస్ అవుతుందని అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

భువనగిరి : స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని సిరివేణికుంట గ్రామంలో సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్, బ్యూటిషియన్ శిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ పడాల అనితతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చెన్న అమృత, వార్డు సభ్యులు ఆకుల కిషన్, నాగలక్ష్మి, కిష్టయ్య, కో ఆప్షన్ సభ్యులు ఆకుల రంగయ్య, నాయకులు వెంకటేశం, పద్మారెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

రామన్నపేట : మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన హరిహరపత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవమూర్తులను పట్టణంలోని ప్రధాన వీధులలో ఊరేగించారు. వాస్తుపూజ అనంతరం ప్రతిష్ఠాపన విగ్రహాలకు క్షీర, జల, ధాన్య, పుష్ప, ఫల, శయ్యాదివాస పూజలను నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. గురువారం ఉదయం గం 7.15 లకు యంత్రస్థాపన చేసి అయ్యప్పస్వామి, గణపతి, సుబ్రమణ్యస్వామి, ధ్వజస్తంభంను ప్రతిష్ఠాపన చేయనున్నారు. ప్రతిష్ఠాచార్యులు దేవగిరి సంతోష్‌శర్మ, శ్యాంశర్మ, మఠం శశిధర్‌లో ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆలయచైర్మెన్ భైరబోయిన లక్ష్మన్, అధ్యక్షుడు కాలేరు వీరేశం, జాల శేఖర్‌రెడ్డి, జెల్ల వెంకటేశం,కామిశెట్టి శేఖర్, బచ్చ బాలరాజు, మస్కు బాబు, మోటె గోపాల్, బాకూరి శివ,లవనం ఉపేందర్, కడారి మల్లేశం, బింగి సైదులు, గంగాపురంప్రవీన్, నర్సింహ, గోదాసు పృథ్వీరాజ్, రోజాలింగం, మోటె రమేష్, రాంబాబు, బాసరాజు అశోక్‌కుమార్ పాల్గొన్నారు.



జలాధివాస పూజలో పాల్గొన్న భక్తులు

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి గుట్ట పైన గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి, ఆంజనేయ స్వామి, నవగ్రహ, ధ్వజ స్తంభ, ముత్యాలమ్మ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం కొనసాగాయి. కార్యక్రమంలో సర్పంచ్ పైళ్ల విజయనర్సిరెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మీమారయ్య, ఉప సర్పంచ్ కేమిడి మల్లేష్, గ్రామస్తులు పైళ్ల సోమిరెడ్డి, తండ సత్తయ్య, కేమిడి సైదులు, వీరేషం, శేఖర్, చెన్నారెడ్డి, సూదగాని పాండు, ఆరాని శేఖర్, గనగాని నర్సింహ, బాలరాజు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువుల పండుగను ఘనంగా జరుపుకోవాలి

ఆత్మకూరు(ఎం): చెరువుల పండుగను ఘనంగా జరుపుకోవాలని తహసీల్దార్ ఎం. జయమ్మ, ఎంపీడీఓ బండారు యాదగిరి, ఏఓ ఎస్. శిల్ప అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగను నిర్వహించనున్న గ్రామాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మలు, బోనాలతో ప్రదర్శనగా చెరువుల వద్దకు వెళ్లాలని సూచించారు. చెరువు కట్టల పొడవున మామిడి తోరణాలతో అలంకరించాలన్నారు. ఆయన వెంట సర్పంచ్ జన్నాయికోడె నగేష్, బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, సామ తిరుమలరెడ్డి, లగ్గాని రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని 14 గ్రామాల్లో గురువారం చెరువుల పండుగ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జ్ఞానప్రకాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చెరువు గట్టుపై కంప చెట్లను ఇప్పటికే తొలగించి శుభ్రం చేసినట్లు తెలిపారు. మహిళతో బోనాలు కట్ట మైసమ్మకు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు.



ఆత్మకూరు (ఎం) : కూరెళ్లలో చెరువును పరిశీలిస్తున్న ఎంపీడీఓ బండారు యాదగిరి

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని 17 గ్రామాల్లోని చెరువుల వద్ద నిర్వహించనున్న చెరువుల పండుగను జయప్రదం చేయాలని ఇరిగేషన్ ఏఈఈ రాధిక, ఏఈ లింగస్వామి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోచంపల్లి చెరువు వద్ద ఇరిగేషన్, మత్స్యశాఖ, మున్సిపల్ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో సాయంత్రం బతుకమ్మ, బోనాల ఉత్సవం, కట్టమైసమ్మకు పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజ లంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ పరిధిలోని నల్ల చెరువుపై గల పోచమ్మ ఆలయ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4:00 గంటలకు నల్ల చెరువు కట్ట వద్ద సభ, సాంస్కృతిక కార్యక్రమలు, కోలాట నృత్యాలు, బోనాలు, బతుకమ్మల కార్యక్రమం జరపనున్నట్లు తెలిపారు. ఇరిగేషన్‌లో వచ్చిన ప్రగతిపై ఇరిగేషన్ అధికారులతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. ఆయా కార్యక్రమాల తర్వాత సాయంత్రం సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బ్రిజ్ భూషణ్ సింగ్‌ను అరెస్టు చేయాలి



బొమ్మలరామారం : రాస్తారోకో చేస్తున్న సీఐటీయూ నాయకులు

బొమ్మలరామారం : భారత మహిళా రెజ్లింగ్ క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో బుధవారం ఆందోళన నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ర్యాకల శ్రీశైలం, మైలారం లక్ష్మయ్య, మైసయ్య, మల్లయ్య, రాములు, హరీష్, సుశీల, బాలమణి, పెంటమ్మ, శంకరయ్య, మంజుల, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మహిళా రెజ్లర్లపై లైంగిన వేధింపులకు పాల్పడిన ఆలిండియా రెజ్లింగ్ పెడరేషన్ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను అరెస్ట్ చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, మల్లేశం, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

బీబీనగర్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నరావులపల్లి, ముగ్దుంపల్లి, జమీలాపేట గ్రామాల్లోని పీహెచ్‌సీ సబ్ సెంటర్లకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. అలాగే నెమురగొముల గ్రామంలో పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళిరెడ్డి, రైతు సమన్వ సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు సుమతి, ప్రేమలతసుభాష్‌రెడ్డి, బాలమణిదేవదాసు, ఎంపీటీసీలు బాలచందర్, విజయలక్ష్మి, రజితఅమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



పీహెచ్‌సీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

సభను జయప్రదం చేయాలి

యాదగిరిగుట్ట: ఈ నెల 11న వలిగొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం నిర్వహించనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పోలీట్ బ్యూరో సభ్యుడు మంద శంకర్‌మాదిగ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం మహా సభకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరించారు. అధికారంలోకి రాగానే కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ వర్గీకరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బూడిద జాని, మాటూరి నవీన్, శివ, మాటూరి చిన్న నవీన్, జహంగీర్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలకు రూ.400 చెల్లించాలి

మోటకొండూర్: ఉపాధిహామీ కూలీలకు రోజు వారీ కూలీ రూ.400 చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశం డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలోని ఉపాధిహామీ కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పనులపై తీసుకొస్తున్న జీఓలను రద్దు చేయాలన్నారు. పనులు చేస్తున్న ప్రదేశంలో కూలీలకు నీడ కల్పించాలన్నారు. రవాణ చార్జీలను, పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో జానమ్మ, బాల్ నర్సయ్య, వెంకటమ్మ, లక్ష్మీనర్సయ్య, శ్రీహరి, భారతమ్మ, శోభ, రజిత, లావణ్య, అంజమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బొల్లు యాదగిరి

మోత్కూరు : ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 8న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. బుధవారం మోత్కూరులో నిర్వహించిన వ్యవసాయ కూలీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాలో ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలన్నారు. పని ప్రదేశంలో టెంట్, తాగడానికి మంచి నీళ్లు, మెడికల్ కిట్టు ఉండాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, నాయకులు కందుకూరి నర్సయ్య, గుండు లక్ష్మి, తీగల సావిత్రి, ఎం.డి.తహర్, జి.కల్యాణి పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

యాదగిరిగుట్ట రూరల్: ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని యాదగిరిగుట్ట జెడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో మండలంలోని చొల్లేరు గ్రామంలో నెల రోజుల పాటు నిర్వహించిన కరాటే, కుంగ్‌పూ శిక్షణ శిబిరాలు బుధవారం ముగిశాయి. కార్యక్రమంలో సర్పంచ్ తోటకూరి బీరయ్య, బండారు శ్రీనివాస్, చెన్న లక్ష్మణ్, మాస్టర్ శ్రీనివాస్, హరిబాబు పాల్గొన్నారు.

బొమ్మ బాలకిషన్ మృతి సీపీఐకి తీరని లోటు

యాదగిరిగుట్ట: బొమ్మ బాలకిషన్ మృతి సీపీఐకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం బొమ్మ బాల కిషన్ సంతాప సభను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మండల కార్యదర్శి జిల్లా జానకిరాములు, శ్రీధర్, పేరబోయిన బంగారి, గోరేటి రాములు, ఆరె పుష్ప తదితరులున్నారు.

కాంగ్రెస్ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా జానిబాబు

చౌటుప్పల్ : కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మునుగోడు నియోజకవర్గ కో–ఆర్డినేటర్‌గా పట్టణ కేంద్రానికి చెందిన ఎస్‌కె.జానిబాబు నియమితులయ్యారు. బుధవారం ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ మజహర్‌పాష నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏసుదాసు, షరీఫ్, అఖిల్, బాబా, అమానతుల్లా, సలాం, యాకుబ్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

బీబీనగర్ : మండలంలోని రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామానికి చెందిన బద్దం శేఖర్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బీఆర్ఎస్ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ. 2లక్షల చెక్కును బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



గుండాల : ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు



చౌటుప్పల్ : బడిబాట ర్యాలీలో పాల్గొన్న కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

గుండాల : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని సీఆర్‌పీ లింగయ్య అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో బుధవారం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బడిఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్య పుస్తకాలతో పాటు రెండు జతల ఏకరూప దుస్తులు, వారానికి మూడు కోడి గుడ్లతో పాటు మధ్యాహ్న భోజనం, వర్క్ బుక్స్ అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పొడిశెట్టి వెంకన్న, ఉపాధ్యాయులు కె.శ్రీలక్ష్మి, ఎస్.విజయలక్ష్మి, అంగన్‌వాడి టీచర్లు గంగాభవాని, పుష్పమ్మ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని లింగోజిగూడెం మున్సిపల్ కౌన్సిలర్ బండమీది మల్లేష్ అన్నారు. బుధవారం మున్సిపరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో జెడ్పీ హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడెం, తాళ్లసింగారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి మాధవరెడ్డి, కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, గ్రామస్తులు బత్తుల స్వామి, సుక్క సుదర్శన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వసతుల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

భువనగిరిటౌన్ : మండలంలోని బొమ్మాయిపల్లిలో ఉన్న ప్రభుత్వ స్థలంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, రమేష్, చింతల పెంటయ్య, వెంకటరెడ్డి, షర్పొద్దీన్ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి



కుర్చీలు అందజేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు

చౌటుప్పల్ : సేవా కార్యక్రమాల్లో ప్రతిఒక్కరూ ముందుండాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు సమకూర్చిన కుర్చీలను బుధవారం ఆయన అందజేశారు. అనంతరం లయన్స్ భవన్ ఎదుట సీసీరోడ్డు ఏర్పాటు చేయించాలని పలువురు లయన్స్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, లయన్స్ సేవా ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, లయన్స్ అధ్యక్షుడు కాసుల వెంకటేశం, ప్రతినిధులు కటకం ప్రశాంత్, కొనసం రాంరెడ్డి, మొగుదాల రమేష్, పోలోజు శ్రీనివాస్‌చారి, రమేష్, రాజు, ప్రతాప్‌రెడ్డి, భాస్కర్, అతహర్‌పాష, ఆంజనేయులు, శ్రీనివాస్‌చారి, సత్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు.

కాంగ్రెస్ పోరాట ఫలితమే అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితమే అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దయ్యాయని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోర్‌కమిటీ కన్వీనర్ భారత లవకుమార్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూ కబ్జాలో తమ పాత్ర ఉందని నిరూపిస్తే రాజీనామా చేస్తామని చెప్పిన అధికార పార్టీకి చెందిన నాయకుడు వెంటనే తమ పదవికి రాజీనామా చేయాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు భోగ భానుమతివిష్ణు, మోటె రజితరాజు, నాయకులు గునిగంటి రమేష్, మెరుగు శశికళ, కట్కూరి పాండు, కుక్క కుమార్, సీహెచ్ కృష్ణారెడ్డి, బిజిలి కుమార్, రాంరెడ్డి, యతినందం, శ్రీను, ఇట్టమోని మహేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆలయ వార్షికోత్సవాలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో మహా పూర్ణాహుతిని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రధాన అర్చకులు దరిపల్లి విష్ణువర్ధనాచార్యులు, పూజారులు పారునంది హరిబాబు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చంద్రారెడ్డి, శ్రీను, మధుసూదన్‌రెడి పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి : ఈ నెల 10న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని రూరల్ ఎస్సై దిలీప్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సబ్ పోస్టాఫీస్‌ను తరలించొద్దని వినతి

భువనగిరిటౌన్ : పట్టణంలోని జగదేవ్‌పూర్ రోడ్ గల సబ్ పోస్టాఫీస్‌ను ఇతర ప్రాంతాలకు తరలించొద్దని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాన తపాల కార్యాలయం సూపరిటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి మజహార్, సలావుద్దీన్, రాషేద్, అబేద్‌అలీ, ఏజాజ్ ఉన్నారు.